విశాలాంధ్ర

# విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం కృషి : సీపీ సుధీర్ బాబు

విశాలాంధ్ర బ్యూరో, మేడ్చల్-మల్కాజిగిరి : విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం పౌష్టికాహార ప్రణాళికను అమలు చేస్తూ, వారికి మంచి ఆరోగ్యం, భవిష్యత్తును అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. శనివారం అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని బాట సింగారం మహాత్మ జ్యోతిబాపూలే సాంఘిక సమీకృత బాలుర ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన యూనిఫామ్ డైట్ లాంచ్ కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి, ఎస్ఓపీ హ్యాండ్ బుక్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాచకొండ కమిషనర్ తసుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మంచి భోజన సదుపాయాలు అందించేందుకు ముఖ్యమంత్రి ఎనిమిది సంవత్సరాల తర్వాత విద్యార్థి డైట్ చార్జీలను 40 శాతం పెంచినట్లు తెలిపారు. అదేవిధంగా, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు బలంగా ఉండాలంటే మంచి పౌష్టికాహారం అవసరమని అన్నారు. విత్తనం కష్టాలను ఎదుర్కొని బలంగా



చెట్టు ఎదిగినట్లుగా, మీరు కూడా కష్టాలను తట్టుకుని గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు. మంచి పౌష్టిక ఆహారం, ఆరోగ్యం బాగుండాలని ఉద్దేశంతో ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. చిన్న వయసులోనే మంచి ఆహారం తీసుకుంటూ భవిష్యత్తులో గొప్ప స్థాయిలలోకి చేరి, మంచి ఆఫీసర్లుగా ఎదగాలని విద్యార్థులకు అయన సూచించారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళిక ద్వారా విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారాన్ని అందిస్తూ, వారి ఆరోగ్యం కోసం ప్రతి విద్యార్థికి నెల డైట్ ఖర్చును పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు డాక్టర్, ఐఏఎస్, ఐపీఎస్ కావాలంటే ప్రతి రోజూ పాఠశాలకు హాజరై, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ వంద శాతం అటెండెన్స్‌తో కష్టపడి చదువుకోవాలని అన్నారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో 10/10 జీపీఏ సాధించేందుకు కష్టపడి ఇష్టంగా చదవాలని అన్నారు.

సాయంత్రం 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు చదువు ఎంత ముఖ్యం అనే విషయాన్ని గుర్తించి, తమ పిల్లలను పాఠశాలలకు పంపించి, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

Date: 15/12/2024, Edition: 100(Hyderabad), Page: 7
Source : https://epaper.visalaandhra.com/

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎన్నుకోవాలి

## ఆరోగ్యానికి,క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

## విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం పౌష్టికాహార ప్రణాళిక అమలు

## మంచి ఆరోగ్యం, భవిష్యత్తును అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.

## సీపీ సుధీర్ బాబు







**ఎల్బీ.నగర్,డిసెంబర్14(ప్రజా ప్రతిభ ):**

శనివారం అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని బాట సింగారం మహాత్మ జ్యోతిబాపూలే సాంఘిక సమీకృత బాలుర ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన యూనిఫామ్ డైట్ లాంచ్ కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి, ఎస్ఓపీ హ్యాండ్ బుక్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మంచి భోజన సదుపాయాలు అందించేందుకు ముఖ్యమంత్రి ఎనిమిది సంవత్సరాల తర్వాత విద్యార్థి డైట్ చార్జీలను 40 శాతం పెంచినట్లు తెలిపారు.అదేవిధంగా, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు.విద్యార్థులు బలంగా ఉండాలంటే మంచి పౌష్టికాహారం అవసరమని అన్నారు. విత్తనం కష్టాలను ఎదుర్కొని బలంగా చెట్టు ఎదిగినట్లుగా,తాము కూడా కష్టాలను తట్టుకుని గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు.మంచి పౌష్టిక ఆహారం,ఆరోగ్యం బాగుండాలని ఉద్దేశంతో ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.చిన్న వయసులోనే మంచి ఆహారం తీసుకుంటూ భవిష్యత్తులో గొప్ప స్థాయిలలోకి చేరి,మంచి ఆఫీసర్లుగా ఎదగాలని విద్యార్థులకు ఆయన సూచించారు.విద్యార్థులు శ్రద్ధతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,రాష్ట్ర వ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళిక ద్వారా విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారాన్ని అందిస్తూ, వారి ఆరోగ్యం కోసం ప్రతి విద్యార్థికి నెల డైట్ ఖర్చును పెంచినట్లు తెలిపారు.ప్రభుత్వం ఈ కార్యక్రమం ద్వారా వెనకబడి ఉన్న వర్గాలకు పౌష్టికాహారం అందించి, వారు మంచి విద్యను అభ్యసించి తమ భవిష్యత్తును మెరుగుపరుచుకునేందుకు అవకాశం ఇస్తోందని అన్నారు.విద్యార్థులు డాక్టర్, ఐఏఎస్,ఐపీఎస్ కావాలంటే ప్రతి రోజూ పాఠశాలకు హాజరై, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ వంద శాతం అటెండెన్స్‌తో కష్టపడి చదువుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలతో సమానంగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో 10/10 జీపీఏ సాధించేందుకు కష్టపడి ఇష్టంగా చదవాలని అన్నారు.సాయంత్రం 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని, తల్లిదండ్రులు చదువు ఎంత ముఖ్యం అనే విషయాన్ని గుర్తించి,తమ పిల్లలను పాఠశాలలకు పంపించి,ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

**సీపీ సుధీర్ బాబు**




**ముద్ర, కాప్రా:** విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభి వృద్ధి కోసం పౌష్టికాహార ప్రణాళికను అమలు చేస్తూ, వారికి మంచి ఆరోగ్యం, భవిష్యత్‌ను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు.అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని బాట సింగారం మహాత్మ జ్యోతిబాపూలే సాంఘిక సమీకృత బాలుర ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన యూనిఫామ్ డైట్ లాంచ్ కార్యక్రమంలో శనివారం సీపీ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి, ఎస్‌టీపీ హ్యాండ్ బుక్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మంచి భోజన సదుపాయాలు అందించేందుకు సీఎం ఎనిమిదేళ్ల తర్వాత డైట్ చార్జీలను 40 శాతం పెంచినట్లు తెలిపారు. అదేవిధంగా, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.



**బాటసింగారంలో మాట్లాడుతున్న సీపీ సుధీర్‌బాబు**

**అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే:** ప్రజా పరిపాలన విజయోత్సవాల్లో భాగంగా ఉన్నతాధికారులు గురుకులాల బాట పట్టారు. గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీల వివరాలను స్వయంగా తెలిపి.. నూతన మెనూను ప్రవేశ పెట్టే కార్యక్రమాలను శనివారం అన్ని ప్రాంతాల్లో లాంఛనంగా ప్రారంభించారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారంలోని మహాత్మా జ్యోతిబా పులే బీసీ బాలుర సీఓఈ కళాశాలలో విద్యాశాఖ కాలేజియట్ కమిషనర్ ఎ.దేవసేన సందర్శించారు. నూతన మెనూను ఆవిష్కరించి.. గురుకులంలోని వంటశాలను, ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులు సంకల్పం, ఆత్మవిశ్వాసంతో ప్రయత్నిస్తే లక్ష్యం సాధించవచ్చన్నారు. అనుకున్న లక్ష్యం నెరవేరకపోయినా అధైర్యపడకుండా మన కోసం మరేదో అవకాశం వేచి ఉందన్న విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ తల్లిదండ్రులు.. పిల్లల అభిరుచిని తెలుసుకొని వారికి నచ్చిన కోర్సు ఎంచుకొనే అవకాశం కల్పించాలన్నారు. విద్యార్థులు దేశ భక్తితో మెలగాలని, ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్లినా.. విద్యాభ్యాసం అనంతరం మాతృభూమికే తిరిగి వచ్చి సేవలందించాలని పేర్కొన్నారు. ◆ గురుకుల పాఠశాల, కళాశాలలను రాచకొండ సీపీ సుధీర్‌బాబు, కొత్తగూడెంలోని గురుకులాన్ని హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ శ్రీవత్స సందర్శించారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఆయా గురుకులాల్లోని విద్యార్థులు మెస్, కాస్మొటిక్ ఛార్జీల పెంపుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో ఎల్బీనగర్ ట్రాఫిక్ డీసీపీ నర్సింహ, వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంక్యానాయక్, మిషన్ భగీరథ ఈఈ రాజేశ్వర్, ప్రిన్సిపల్స్ వెంకట్‌రెడ్డి, మోహన్‌రావు, సుధాకర్, మండల అధికారులు పాల్గొన్నారు.